# TELANGANA STATE CHAPTER of IRIA

**IRIA FREE MULTISPECIALITY CAMP AT KODAKANDLA VILLAGE , WARANGAL DIST**

Dear Members,

Greetings from Telangana State Chapter of IRIA

Telangana State Chapter of IRIA in association with Dr.KPR FOUNDATION organized one day free multi speciality mega medical camp on 17th January 2016 (Sunday), at Kodakandla village, Warangal Dist, about 150 Kms distance from Hyderabad. 1100 patients from Kodakandla and the surrounding villages attended the camp.

Mr.Rapolu Ananda Bhaskar, Member of Parliament (Rajyasabha) inaugurated the camp in the presence of former MLA and eminent endocrinologist Dr.N. Sudhakar Rao, Dr.T.Narasinga Reddy, President IRIA TS Chapter, Dr. Eshwar Chandra, vice president, Dr.M.Anitha, General Secretary, Dr. P.Lalitha, Treasurer, Dr. L.T.Kishore and other office bearers of IRIA TS Chapter, village Sarpanch and other important leaders of the village.

Cardiologists, Physicians, Gastroenterologist, Gynaecologists, Paediatricians, Endocrinologists, Radiologists, Orthopedicians, Surgeons, Pulmonologist, Dermatologist and Neurologist have participated in the camp from various corporate Hospitals including CARE, Basavatarakam Indo-American Cancer Hospital, Asian Institute of Gastroenterology, Yashoda Hospital, Kamineni Hospital, ESI Hospital from Hyderabad and doctors from Warangal participated in the camp. The Basavatarakam Indo American Cancer Hospital and Yashoda Hosptal have provided mobile X-Ray, Ultrasonography, Mammography and ECG services in the camp. Endoscopic procedures were done in the mobile van sent from Asian Institute of Gastroenterology. In addition, Care hospital provided 3 ECG machines and ESOATE provided one ultrasound machine in the camp. Fuji and care stream sponsored x-ray and mammographic films.

1100 Patients attended the camp and utilised the various diagnostic and therapeutic services. It was a very well organized camp and the first of its kind in the history of IRIA that was organised in such a big way with huge turnout of the patients. Local hospitality was extended by KPR Foundation. Around 35 doctors (15 Radiologists), 10 sisters, 6 Technicians and 40 local volunteers participated in the camp. About 60 X rays, two mammograms, 50 ultrasound, 30 ECG examinations, 15 endoscopies along with 300 blood samples were taken for blood sugar. Medicines were given to all the patients by KPR Foundation.

On behalf of IRIA TS Chapter we immensely thank Dr.K.Prabhakar Reddy, President AOSR and President of KPR Foundation for organizing such an excellent Free Medical Camp in his village KODAKANDLA and for his personal care and kind hospitality extended to all the medical staff participated in the camp.

# News and Photo Gallery

సాక్షి మన పాలకుర్తి
12 | వరంగల్
సోమవారం | జనవరి | 18 | 2016



## వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

17-01-2016

- ప్రారంభించిన ఎంపీ రాపోలు ఆనందభాస్కర్
- 1,100 మంది రోగులకు వైద్య పరీక్షలు



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ



రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కొడకండ్ల: మండల కేంద్రంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే కుందూరు మధుసుదన్‌రెడ్డి స్మారకార్థం కేపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో రోగులు హాజరుకాగా వైద్య శిబిరాన్ని ఎంపీ రాపోలు ఆనందభాస్కర్ ప్రారంభించారు. గ్రామీణ పేద ప్రజలందరికి వైద్య సేవలందించడమే లక్ష్యంగా కేపీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుందూరు ప్రభాకర్‌రెడ్డి ఇండియన్ రేడియాలజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌రావు, ఎంపీపీ బానోత్ జ్యోతి, జెడ్పీటీసీ బాకి లలిత, సర్పంచ్ జక్కుల విజయమ్మ, జెడ్పీ రిటైర్డ్ సీఈఓ కుందూరు రాంరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, అమరేందర్ రెడ్డి, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్, వరంగల్‌లకు చెందిన కార్పొరేట్ ఆసుపత్రులకు చెందిన రేడియాలజిస్ట్, కార్డియాలజిస్ట్, పీడియాట్రిషన్స్, ఆర్థోపెడిక్, డెర్మాలజిస్ట్, సర్జన్, న్యూరో, ఫిజిషియన్స్, ఎండోక్రైనాలజిస్ట్ వైద్యులు 35 మందికి పైగా హాజరై 1100 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు.

## పేదప్రజల చెంతకు ఆధునిక వైద్యం



వైద్య శిబిరానికి తరలివచ్చిన జనం

కొడకండ్ల, న్యూస్‌టుడే: మారుమూల పల్లె పేద ప్రజలకు వేలాది రూపాయలు ఖర్చు పెడితేనే కాని లభించని ఆధునిక వైద్యం ఉచితంగా లభించింది. దివంగత మాజీ ఎమ్మెల్యే కుందూరు మధుసూదన్ రెడ్డి స్మారకార్థం ఆయన కుమారుడు డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి కేపీఆర్ ట్రస్ట్ వారి సహకారంతో ఆదివారం కొడకండ్ల గ్రామంలో మల్టీ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనందభాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్పొరేట్ ఆస్పత్రులకు చెందిన వైద్య నిపుణులు 38 మంది, 50 మంది సహాయకులు శిబిరంలో పాల్గొన్నారు. యశోద, బసవతారకం, ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ ఆస్పత్రుల నుంచి తీసుకువచ్చిన ఆధునిక యంత్రాలతో వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 1,011 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులోంచి 45 మంది రోగులకు వివిధ వ్యాధులకు సంబంధించి శస్త్రచికిత్సలు చేయించుకోవాల్సిందిగా సిఫార్సు చేశారు. ఇద్దరికి క్యాన్సర్ వ్యాధి నిర్ధరణ పరీక్షలు జరిపి ఉచిత చికిత్స అందించనున్నట్లు వివరించారు. కొడకండ్ల శివారు హక్యాతండకు చెందిన 13 సంవత్సరాల బాలుడు బానోత్ మోహన్‌కు గుండె సంబంధిత వ్యాధి ఉన్నట్లు గుర్తించిన వైద్యులు, కేర్ ఆస్పత్రిలో ఉచిత శస్త్రచికిత్స అందించేందుకు ముందుకు వచ్చారు. పరీక్షల అనంతరం ఈ ప్రాంతంలోని ప్రజలు అధికశాతం కీళ్లనొప్పులు, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నట్లు వైద్య బృందం గుర్తించింది. శిబిరం విజయవంతానికి సహకరించిన వారందరికీ కేపీఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



శిబిరంలో పాల్గొన్న వైద్యనిపుణులు

మస్తే తెలంగాణ 5 వరంగల్



హెల్త్ క్యాంపను ప్రారంభిస్తున్న ఎంపీ రాపోలు

## గ్రామాల్లో హెల్త్ క్యాంపులు హర్షణీయం: రాపోలు

కొడకండ్ల, జనవరి 17: కేపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదల కోసం మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనందభాస్కర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో కేపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే కుందూరి మధుసూదన్‌రెడ్డి స్మారకార్థం వైద్య సేవలు అందించి, ఉచితంగా మందులను అందిస్తున్న కేపీఆర్ ఫౌండేషన్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. యశోద, కేర్, బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్స్‌కు చెందిన 38 మంది వైద్యులు పాల్గొని, 12 వందల మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. 45 మంది రోగులను గుర్తించి సర్జరీకోసం సిఫార్సు చేశారు. కార్యక్రమం లో డీఎంహెచ్‌వో సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.సుధాకర్‌రావు, కేపీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కుందూరి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర రేడియాలజిస్టుల సంఘం అధ్యక్షుడు నర్సింగరెడ్డి, మాజీ జడ్పీ సీఈవో కుందూరి రాంరెడ్డి, స్థానిక సర్పంచ్ జక్కుల విజయమ్మ, కాంగ్రెస్ నాయకులు కుందూరి వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరిరావు, ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, దూలం సతీశ్‌గౌడ్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 6 తొర్రూరు
వరంగల్ | సోమవారం 18 జనవరి 2016

## గ్రామీణప్రాంతాల్లో మెగా వైద్య శిబిరం అభినందనీయం

ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్

కొడకండ్ల: గ్రామీణ ప్రాంతాల్లో అధునాతన పరికరాలతో మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద భాస్కర్ అన్నారు. ఆదివారం కొడకండ్ల మండల కేంద్రంలో కేబీఆర్ ఫౌండేషన్ [illegible] కుందూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం మాజీ ఎమ్మెల్యే కుందూరు మధుసూదన్‌రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం కోసం [illegible] అందించడం [illegible]. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. శిబిరంలో 1200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ [illegible] సంఘం అధ్యక్షుడు [illegible], మాజీ జడ్పీటీసీ కుందూరు [illegible] పాల్గొన్నారు.

## నేడే మల్టీస్పెషాలిటీ వైద్యశిబిరం

కొడకండ్ల, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే కుందూరు మధుసూదన్‌రెడ్డి స్మారకార్థం కేబీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కొడకండ్లలో నిర్వహించనున్న మల్టీ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరానికి భారీ ఏర్పాట్లు చేశారు. పేద ప్రజలందరికీ విద్య, ఆరోగ్యం, యువతకు క్రీడలు అందించటమే లక్ష్యంగా సేవలందిస్తున్న ట్రస్ట్ మారుమూల గ్రామాల్లో రోగులకు పూర్తిస్థాయిలో వైద్యశిబిరం ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దినట్లు ట్రస్ట్ అధ్యక్షుడు కె.ప్రభాకర్‌రెడ్డి శనివారం విలేకరులకు వివరించారు. చిన్న పిల్లల వైద్యం, స్త్రీల సమస్యలు, జీర్ణకోశ వ్యాధులు, ఎముకలు, కీళ్ళు, నరాల బలహీనత, గుండె వ్యాధులు, తదితర 28 రకాల రోగాలకు ఆధునిక యంత్రాలతో పరీక్షలు నిర్వహించి చికిత్స అందించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్, వరంగల్ నగరాల్లోని పలు కార్పొరేట్ ఆస్పత్రుల నుంచి 38 మంది వైద్య నిపుణులు, బసవతారకరామ క్యాన్సర్ ఆస్పత్రి, యశోద ఆస్పత్రుల సహకారంతో మూడు ప్రత్యేక వాహనాల్లో అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే, ఈసీజీ, ఎండోస్కోప్, మెమోగ్రాఫీ పరీక్ష యంత్రాలను వైద్యశిబిరానికి తరలించారు. ఉచిత మందుల పంపిణీతో పాటు శస్త్రచికిత్సలవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గుండె శస్త్రచికిత్సలు అవసరమైతే కేర్ ఆస్పత్రిలో వారి ట్రస్ట్ ద్వారా నిర్వహించే అవకాశముందని ఆయన తెలిపారు. ఉదయం 9 గంటలకు వైద్య శిబిరాన్ని ఎంపీ రాపోలు ఆనందభాస్కర్, జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ సాంబశివరావు ప్రారంభించనున్నట్లు తెలిపారు.































































Dr T Narsinga Reddy
President, Telangana state chapter of IRIA



Dr.Anitha Mandava
Hon.General Secretary